క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



మాగనూర్: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసినందుకుగాను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే నివాసంలో శాలువాతో సన్మానించారు. ఈ మేరకు.. మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి విశేష సేవలను గుర్తించి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆఫ్ పాండిచ్చేరిచే గౌరవ డాక్టరేట్ రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

మక్తల్: నారాయణపేట జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజేయూ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించే జర్నలిస్టు మహాసభ సమావేశానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరుకావాలని గురువారం జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు శ్రీనివాసులు, వాకిటి అంజయ్యచారి ఆహ్వానించారు. గణప, శివశంకర్, రాము, రవి, శివ, శ్రీనివాసులు, తిరుపతి, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

మహాసభ కరపత్రాల విడుదల



దామరగిద్ద: సీపీఎం జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, మండల కార్యదర్శి అంజిలయ్యగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కంసాన్‌పల్లిలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ నవంబర్ 3, 4తేదీల్లో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సీపీఎం మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సభలో జిల్లా సమగ్రాభివృద్ధికి భవిష్యత్ పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



మాగనూర్: మండలంలోని కొల్పూర్‌లో నూతన శివలింగం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.. గొప్ప చరిత్ర కలిగిన కొల్పూర్ ప్రాంతంలో నేడు పురాతన శివాలయం ప్రదేశంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగ్గిన విషయమన్నారు. స్వామివారి అనుగ్రహం గ్రామస్తులపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఆలయాన్ని గ్రామానికి చెందిన రాజరాజేందర్ దేశ్‌ముఖ్, రాజనాగేందర్ దేశ్‌ముఖ్ సొంతంగా నిర్మించారు. కార్యక్రమంలో మల్లికార్జున్ దేశ్‌ముఖ్, పీఎస్‌సీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఈశ్వర్‌యాదవ్ పాల్గొన్నారు.

భగవద్గీత పుస్తకాలు అందజేత



మరికల్: మండలంలోని తీలేర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు టీటీడీ ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాలను అందజేశారు. టీటీడీ ధర్మప్రచార కర్త శ్రీరాములు విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను అందజేసి, ప్రతి నిత్యం ఈ పుస్తకం చదవడంతో జ్ఞానంతో పాటు దైవభక్తి పెరుగుతుందన్నారు. పుస్తకాలు తీసుకున్న వారందరు క్రమతప్పకుండా చదవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పంచాయతీ దుకాణాల వేలం వాయిదా

మరికల్: గ్రామ పంచాయతీ దుకాణాలకు సంబంధించిన వేలం పాట వాయిదా పడింది. గతంలో దుకాణాలను దక్కించుకున్న వారి అగ్రిమెంట్ పూర్తి కాకముందే వేలం పాట నిర్వహించడంపై దుకాణాలు దక్కించుకున్న వారు కోర్టుకు వెళ్లడంతో వాయిదా పడినట్లు కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో నివేదిక అందజేసిన తర్వాత మరో తేదీని ప్రకటించి వేలం పాట నిర్వహిస్తామన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- బీటీరోడ్డు మంజూరుపై ఆయా గ్రామస్తుల హర్షం



మాగనూర్‌లో పెగడబండ రోడ్డును పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ అధికారులు

కృష్ణా: గ్రామ పంచాయతీ, మండల కేంద్రాలకు రవాణా సౌకర్యాలను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం కంకర, మట్టిరోడ్లను బీటీరోడ్డుగా మార్చేందుకు అవసరమైన అనుమతులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు.. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో చర్యలో భాగంగా అంచనాల తయారీ, టెండర్ల, ప్రక్రియలను వేగవంతంగా చేపట్టి పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

సీఆర్‌ఆర్ నిధులకింద..

2024–05 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సీఆర్‌ఆర్ నిధుల కింద బీటీ రోడ్లు నిర్మించనున్నారు. జిల్లాలోని మట్టిరోడ్లను బీటీరోడ్లుగా మార్చేందుకు పచ్చజెండా ఊపింది. కృష్ణా మండల కేంద్రం నుంచి గుర్జాల్ వరకు రూ. 2. 40కోట్లతో 2 కిలో మీటర్లు, మాగనూర్ మండలం నుంచి పెగడబండ వరకు రూ.3.80 కోట్లతో 4కిలో మీటర్ల రోడ్డు నిర్మించనున్నారు. మంజూరైన ఆయా గ్రామాల పరిధిలోని హ్యాబిటేషన్ గ్రామాలను అనుసంధానించే క్రమంలో అవసరమయ్యే బీటీతోపాటు బ్రిడ్జిలను సైతం నిర్మించనున్నారు. ఆయా గ్రామాలకు పూర్తిస్థాయిలో మట్టిరోడ్లను బీటీరోడ్లుగా తీర్చిదిద్దేందుకు అనమతులు మంజూరు చేయడంతో ఆయా గ్రామాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..



గ్రామీణ ప్రాంతాలకు బీటీరోడ్లు మంజూరు చేయడంతో ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. కనీస అవసరాలైన తాగునీరు, రోడ్డు, తదితర మౌళిక అవసరాలను తీరుస్తుండడంతో తమకు చాలా ఆనందంగా ఉంది.

-నారాయణ, గుడెబల్లూర్ గ్రామం

త్వరలో పనులు ప్రారంభిస్తాం..



గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను బీటీరోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కృష్ణా మండల కేంద్రం నుంచి గుర్జాల్ వరకు రూ. 2. 40కోట్లతో 2 కిలో మీటర్లు, మాగనూర్ మండలం నుంచి పెగడబండ వరకు రూ.3.80 కోట్లతో 4కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైంది. త్వరలో టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తాం..

- మారుతి, పంచాయతీరాజ్ ఏఈ

త్వరలో పనులు ప్రారంభిస్తాం..



మాగనూర్ చెరువు కట్టను పరిశీలిస్తున్న అధికారులు

నర్వ: దశాబ్దాలుగా రహదారి సమస్యతో అవస్థలు పడుతున్న జక్కన్నపల్లి గ్రామస్తులకు ఎట్టకేలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బీటీ రోడ్డు మంజూరు చేయించారు. దీనికి సంబంధించి సర్వే పనులను గురువారం పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు చేపట్టారు. ఈ మేరకు.. నర్వ నుంచి జక్కన్నపల్లి వరకు బీటీరోడ్డు నిర్మాణానికి స్టేట్ ఫండ్స్ నుంచి రూ.2.90 లక్షలు నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఈఈ హీర్యానాయక్ తెలిపారు. సర్వే పనులను మండల కాంగ్రెస్ నాయకులు అధికారులతో కలిసి చేపట్టారు. రోడ్డునిర్మాణంలో ఏర్పాటు చేయబోయే అవసరమైన కల్వర్టులు, తదితర వాటిని సర్వేలో అధికారులు గుర్తించారు. సర్వే అనంతరం ఈఈ మాట్లాడుతూ.. ఈ నిధులతోపాటు మండలంలోని మూడు ప్రాంతాలు కొత్తపల్లి, లక్కర్‌దొడ్డి, జక్కన్నపల్లి గ్రామాల్లోని రోడ్డుపై కల్వర్టు ఏర్పాటుకు ఎఫ్‌డీఆర్ నిధులు రూ.15 లక్షలు మంజూరైందన్నారు. ఒక్కొకల్వర్టు నిర్మాణానికి కలెక్టర్ నిధులు రూ.5లక్షలు మంజూరు చేశారన్నారు. త్వరలో ఈ పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ కల్యాణ్‌రెడ్డి, ఏఈ ప్రవీణ్, ఎంపీడీఓ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ నాయకులు చెన్నయ్యసాగర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, రామన్‌గౌడ్, కోట్ల నాగిరెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ (ఎన్‌హెచ్–167)చౌరస్తా నుంచి అచ్చంపేట వరకు నూతనంగా మంజూరైన బీటీరోడ్డు నిర్మాణం కోసం ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ హీర్యానాయక్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ మేరకు..రోడ్డునిర్మాణంలో ఏర్పాటు చేయబోయే అవసరమైన కల్వర్టులు, తదితర వాటిని సర్వేలో అధికారులు గుర్తించారు. పంచాయతీ రాజ్ ఏఈఈ మారుతి, ఆనంద్‌గౌడ్, ఆనంద్, నాయకులు శివరాంరెడ్డి, వాకిటి శ్రీనివాసులు, నర్సింహారెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నారాయణగౌడ్

మద్దూరు: డిగ్రీ కళాశాల ఇన్‌చార్జిగా నారాయణగౌడ్‌ను నియమిస్తూ కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధిపతిగా పనిచేస్తున్న నారాయణగౌడ్‌కు కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ డాక్టర్. రాజేంద్రప్రసాద్ బాధ్యతలను గురువారం అప్పగించారు. ఈ మేరకు.. నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు, నాయకులు, ప్రభుత్వ సహకారంతో కళాశాల అభివృద్ధిని పాటుపడుతానని తెలిపారు. అనంతరం నూతన ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు, ఉపన్యాసకులు స్వాగతం పలికారు.

ఎస్‌ఐకి అభినందన



ధన్వాడ: ఎస్‌ఐ రమేష్‌ను జోగుళాంబ జోన్–7 డీఐజీ ఎల్‌ఎస్. చౌహాన్ అభినందించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ మేరకు.. రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం బాగుందని ఎస్‌ఐని అభినందించారు. ఎస్సీ యోగేష్, సీఐ రాజేందర్, కానిస్టేబుల్ సుదర్శన్, వినయ్, అరవింద్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటమొద్దు



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ. ఆరువేల కోట్లకుపైగా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు నేటికీ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సరైంది కాదన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో విద్యారంగాన్ని గాడిలో పెడతానని చెప్పి విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల తలరాతలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం బిల్డింగ్ రెంట్లు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ కళాశాలలను మూసివేసే పరిస్థితి వచ్చిందన్నారు. తక్షణమే ప్రభుత్వ స్పందించకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో ఏఓ జయసుధకు అందజేశారు. గౌస్, మహేష్, సురేష్, నవిత, నవ్యశ్రీ, అఖిల, అశ్విని, శ్వేత, స్వరూప, ప్రీతి, శిరీష, అజయ్, నరేష్, సాగర్, రాజు, శ్రీను, గణేష్, విష్ణు, అంజి, నర్సింహ పాల్గొన్నారు.

సౌత్‌జోన్ మేళాలో విద్యార్థుల ప్రతిభ



నారాయణపేట రూరల్: కర్ణాటక రాష్ట్రం మంగళూర్‌లో ఈ నెల 18నుంచి 20 వరకు మూడురోజుల పాటు జరిగిన సౌత్‌జోన్ గణిత, సంస్కృతి మేళాలో పేటకు చెందిన విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచారు. వేద గణిత పత్ర సమర్పణలో ప్రణవ్, ద్వితీయ, మట్టి వినాయకుల తయారీలో నితిన్ ద్వితీయ, 15 ప్రయోగాల అంశంలో అభిషేక్ ద్వితీయ, వేదగణితం క్విజ్‌లో చరణ్, మోనేష్, సాయిఅపూర్వల జట్టు ద్వితీయ, గణిత 10ప్రయోగాల అంశంలో శిరీష తృతీయ బహుమతి సాధించారు. ఈ మేరకు గెలుపొందిన విద్యార్థులను గురువారం పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

దేవత చిత్రాల బాణాసంచా కాల్చొద్దు

దామరగిద్ద: పవిత్ర దీపావళి రోజున దేవి దేవతల చిత్రాలతో ఉన్న బాణాసంచా కాల్చొద్దని కృష్ణ ధర్మ రక్షణ సంస్థ జిల్లా అధ్యక్షుడు మోహన్ చారి కోరారు. విజయానికి ప్రతీకగా హిందుబంధువులు లక్ష్మీదేవిని పూజిస్తు, దీపాలను వెలిగించి ఇంటింటా వెలుగు నింపుతారన్నారు. బాణాసంచాపై లక్ష్మీదేవి చిత్రాలతో తయారుచేసిన బాణాసంచాను పేల్చి హిందూ ధర్మాన్ని ఆపవిత్రం చేయొద్దని, దేవతల చిత్రాలు లేని బాణాసంచాను కాల్చి దీపావళిని జరుపుకోవాలన్నారు.

పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



ఎంపీడీఓకు వినతి పత్రాన్ని అందిస్తున్న నాయకులు

కోస్గి: ప్రభుత్వం పేదలకు ఇవ్వనున్న ఇందిరమ్మ ఇళ్లను పంచాయతీ కార్మికులకు సైతం ఇవ్వాలని ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీఓ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు మొదటి విడతలోనే ఎంపికచేసి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. సక్రమంగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలుచోట్ల రెండునెలల నుంచి ఆరునెలల వరకు బకాయిగా ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాము, బాలయ్య, వెంకటయ్య, హన్మంతు, లక్ష్మీ, మొగులప్ప, మల్లేష్, కుర్మప్పతోపాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

మున్నూర్ కాపులు అన్నిరంగాల్లో రాణించాలి



ఊట్కూరు: మున్నూరు కాపు కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలని సంఘం జిల్లా కన్వీనర్ బండి శివరాంరెడ్డి కోరారు. మండలంలోని మున్నూరు కాపు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. మున్నూరుకాపు కులస్తులు ఐక్యతతో ఉండి సామాజికంగా రాజకీయంగా ఎదగాలని కోరారు. పేదవిద్యార్థులకు ఉన్నత చదువులు చదివేందుకు సంఘం అన్నివిధాల సహకరిస్తుందని వారు తెలిపారు. జిల్లాలో గ్రామ మండల కమిటీలను ఏర్పాటుచేసి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఇటీవల డీఎస్సీలో ఉద్యోగం పొందిన ఉపాధ్యాయుడు మహేష్‌ను సంఘం సభ్యులు సన్మానించారు. సమావేశంలో సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు గట్టువిజయ్‌కుమార్, ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డి, యాంకి హన్మంతురెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి బాల్‌రాం

నారాయణపేట: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరుతూ.. శుక్రవారం సీఐటీయూ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరిని బేషరతుగా పర్మినెంట్ చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సోచనీయమన్నారు. ఈ నెల 25న సీడీఎంఏ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు హన్మంతు, కోశాధికారి సాయిలు, నాయకులు గణేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈఓ నిజాముద్దీన్



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎం అశోక్

కృష్ణా: మండలంలోని తంగిడి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ నిజాముద్దీన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు.. పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా తరగతుల వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిక్షించారు. అనంతరం ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో విధులు నిర్వహించి, విద్యాప్రమాణాలు మెరుగుపర్చాలని కోరారు. హెచ్‌ఎం విరుపాక్షప్ప, అనిల్‌గౌడ, జ్యోతి, ఇమామ్ సాబ్, ఖాసీం అలీ, సీఆర్‌పీ అమీన్‌రెడ్డి పాల్గొన్నారు.

దామరగిద్ద: వెనకబడిన విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచాలని కాంప్లెక్స్ జీఎచ్‌ఎం అశోక్ అన్నారు. గురువారం మండలంలోని సజనాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను ప్రశ్నించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. చదవడం రాయడం, వంటి చతుర్విద ప్రక్రియలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు గైర్హాజరు కాకుండా విధిగా రోజు పాఠశాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంతో పాటు సీఆర్‌పీ ఉషనప్ప తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవిత చరిత్రలను చదవాలి



గాంధీ విగ్రహానికి పూలమాలవేస్తున్న డా. విజయ్‌కుమార్ తదితరులు

ఊట్కూరు: విద్యార్థులు చిన్నప్పటి నుంచే మహనీయుల జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తి పొందాలని రిటైర్డ్ డీఈఓ డా. విజయ్‌కుమార్ అన్నారు. సత్యశోధక్ పాదయాత్రలో భాగంగా గురువారం 23వ రోజు ఊట్కూరు గ్రామానికి చేరుకున్నారు. ఆయనకు గ్రామస్తులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రను వివరించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి పుస్తక పఠన ంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహపై అవగాహన పెంచుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజల్లో, విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి వందరోజుల పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, గ్రామస్తులు ఎల్కోటి నారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, నరేష్, పసంద్‌కుమార్, తరుణ్‌కుమార్, అశోక్‌బాబు పాల్గొన్నారు.

మరుగుదొడ్లపై అవగాహన పెంచాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ మొగులప్ప

ఊట్కూరు: మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఆర్‌డీఓ మొగులప్ప కోరారు. గురువారం మండలంలోని మండల పరిషత్ భవనంలో ఉపాధిహామీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ కొనసాగుతున్న గ్రామ సభలో ఉపాధిహామీ పథకంపై చర్చించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో జాబ్‌కార్డులు, ఎంత కూలీలు పనిచేస్తున్నారు? చేపట్టాల్సిన పనులపై ప్రజలతో చర్చించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ధనుంజయగౌడ్, ఏపీఓ సత్యప్రకాష్, ఎంపీఓ లక్ష్మినర్సింహారాజు, గ్రామ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ లక్ష్మికాంత్‌రెడ్డి

ధన్వాడ: ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని బీజేపీ జిల్లా కన్వీనర్ లక్ష్మికాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదుపై కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో చేసేదేం లేక రైతులు దళారులను ఆశ్రయించి మోసపోతున్నారని వాపోయారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించాలని, పెట్టుబడుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంచంద్రయ్య, ఉమేష్, మల్లయ్య, గోపి, చింతన్‌పూవ్వ నర్సింహులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రఘుప్రేమ తీర్థుల జయంతోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు



స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని పరిమళాపురం శ్రీ రాఘవేంద్రస్వామి ఆలయంలో గురువారం రఘుప్రేమ తీర్థుల జయంతోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు.. స్వామివారికి సుప్రభాతం, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, హరిదాసుల సంకీర్తనలతో మహారథోత్సవం తదితర పూజాకార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం విద్వాన్ అనిల్‌దేషాయ్, హరీష్ ఆచార్యుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించారు. స్వామివారి మహిమలను కొనియాడారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింహాచారి, భీంసేన్‌రావు, ప్రభంజన్‌రావు, పద్మనాభరావు, మంజునాథ్‌జోషి, నారాయణరావు, గోపీనాథ్‌రావు, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ పటిష్టతనే లక్ష్యంగా పనిచేద్దాం



కమిటీ సభ్యులతో జిల్లా కన్వీనర్ నరేష్

నారాయణపేట రూరల్: ఏబీవీపీ పటిష్టతకు కృషిచేద్దామని ఆ సంఘం జిల్లా కన్వీనర్ నరేష్ అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన నూతన కమిటీ ఎన్నికకు ఆయన హాజరై మాట్లాడారు.. ఏబీవీపీలో సభ్యత్వం పొందడం ప్రతి ఒక్క కార్యకర్త పూర్వజన్మ సుకృతమని అన్నారు. నాయకుడిగా ఎదిగిన ప్రతి ఒక్కరూ సంఘం పటిష్టతకు అహర్నిషలు కష్టపడి పనిచేయాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోదామన్నారు. విద్యా వ్యవస్థలో సానుకూల మార్పులకు కృషిచేద్దామన్నారు. అనంతరం నూతన నగర కార్యదర్శిగా సతీష్, కార్యదర్శిగా వెంకటేష్, ఖేల్ ఇన్‌చార్జిగా శివరాజ్, హాస్టల్స్ ఇన్‌చార్జిగా ఓంకార్‌ను ఎన్నుకున్నారు. అనంతరం వారితో ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలను వివరించారు. కార్యక్రమంలో చరణ్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులపై అవగాహన



ఊట్కూరు: మండలంలోని కొల్లూరు, మల్లెపల్లి పాఠశాలలో పొగాకు ఉత్పత్తులపై వైద్యసిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. దూమపానం, గుట్కాలతో క్షయవ్యాధి, క్యాన్సర్ తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులతోపాటు తమ బంధువులకు పొగాకు ఉత్పత్తులతో వచ్చే వ్యాధుల గురించి తెలుపాలని వారు సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది విజయ్‌కుమార్, మహేశ్వరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.